# నవభూమి
## హైదరాబాద్

16 మార్చి ,2025 ఆదివారం|పేజీలు:6

www.epaper.navabhoomi.in




## కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమా లేక..
# వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా?



రేవంత్ రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, మార్చి 15:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి ( సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.."కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరు. రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి.

ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అద్దె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్టేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని" చెప్పారు.కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు

### రెండోసారి నేనే ముఖ్యమంత్రిని..

**మొదటిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ఓట్లు వేశారు**
**రెండోసారి నా మీద నమ్మకంతో ఓట్లు వేస్తారు**
**శాసనమండలి ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి**

రాష్ట్రానికి రెండోసారి కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. మొదటిసారి బీఆర్ఎస్ పార్టీ మీద వ్యతిరేకతతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారని, రెండోసారి తన మీద నమ్మకం ఉంచి జనం ఓట్లు వేస్తారని ధీమా వ్యక్తంచేశారు. శాసనమండలి ప్రాంగణంలో శనివారం ఆయన మీడియాతో ముచ్చటించారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల కోట్ల రుణమాఫీ జరిగిందని, ఒక్క కుటుంబంలో నలుగురు ఉంటే అందరికీ రుణమాఫీ చేశామని, అటువంటి ఉమ్మడి కుటుంబాలలోని వారు కోటి మంది ఉంటారని చెప్పుకొచ్చారు.

కోటి మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తామని, వారు వేసే ఓట్లతోనే గెలుస్తామని అన్నారు. రాష్ట్రంలో కులగణన ఇప్పుడు కాకుంటే ఇక ఎప్పటికీ కాకపోయేదని, ప్రజలెవరైనా ఆస్తులు, అప్పుల గురించి తప్పుగా చెప్పవచ్చేమో కానీ కులాన్ని ఎవరూ తప్పుగా చెప్పరు అని అన్నారు. జనాభా లెక్కల గురించి కేంద్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను అడిగిందని, దీని ప్రకారం 2026లో జనాభా లెక్కలు పూర్తిచేసి 2027లో నోటిఫై చేస్తారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు అనుగుణంగా కేంద్రం డీలిమిటేషన్‌కు సమాయత్తం అవుతుందని, ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవద్దని తాము ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.

### 31లోగా రైతుభరోసా వేస్తాం

ఈ నెల 31వ తేదీలోగా రైతులందరికీ రైతుభరోసా సాయం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అసెంబ్లీలో సమాధానమిచ్చారు. రైతబంధు కింద గత ప్రభుత్వం ఒక్కో ఎకరానికి ఏడాదికి రూ.10 వేలను అందించిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.12 వేలకు పెంచి అమలు చేస్తున్నామని తెలిపారు. రైతుభరోసా నిధులను విడతల వారీగా విడుదల చేస్తున్నామని తెలిపారు. పులిచింతలతో తెలంగాణకు నష్టం లేదు: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏపీ ప్రభుత్వం నిర్మించిన పులిచింతల ప్రాజెక్టుతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను వదులుకునే ప్రసక్తే లేదని అన్నారు. కృష్ణాజలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని శాసనసభలో బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి లేవనెత్తిన అంశంపై మంత్రి స్పందించారు. కృష్ణా జలాల్లో తెలంగాణా వాటాను తేల్చేందుకు కేంద్రం వద్ద పోరాడుతున్నామని చెప్పారు

## మంత్రి మాస్
# వార్నింగ్



**సోషల్ మీడియాలో తన ఫోటోలు మార్ఫింగ్ చేసి,మానసిక క్షోభకు గురిచేశారని మంత్రి సీతక్క ఆవేదన**

**అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని దుర్మార్గంగా చిత్రీకరిస్తున్నారు.. ఓ రకంగా చూపుతున్నారని మంత్రి మండిపాటు- సోషల్ మీడియాను మంచికి వాడాలే తప్ప చెడుకు కాదన్న మంత్రి**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, మార్చి 15:** సోషల్ మీడియా లో తన ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసిక క్షోభకు గురి చేశారంటూ మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధాన్నీ కొంతమంది దుర్మార్గులు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా వల్ల తాను కుమిలిపోయానని, దాన్ని కట్టడించడం చాలా అవసరమని అన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారని, దాంతో తాను డీ మోరల్ అయినట్లు సీతక్క వెల్లడించారు. సోషల్ మీడియాను బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారానికి వాడుతోందని, అది కుటుంబాలను బజారుకీడుస్తోందని మండిపడ్డారు. సోషల్ మీడియా దుష్ప్రచారం గురించి తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం తామందరికీ రిలీఫ్ అనిపించిందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు రాజకీయాల్లో ఎదగడమే చాలా కష్టమని, అలాంటిది తాము ఈస్థాయికి వస్తే మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ ఆగ్రహించారు. సోషల్ మీడియాను సోషల్ సర్వీస్‌కు వాడుకున్న తానూ అందరిలాగానే ఇబ్బందులకు గురైనట్లు చెప్పుకొచ్చారు. కరోనా సమయంలో ఎంతో సర్వీస్ చేశానని, దానిపైనా సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శించారంటూ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు.

బాడీ షేమింగ్, ఫొటోలు మార్ఫింగ్, అనని మాటలు అన్నట్లుగా చూపిస్తున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారం చేపటిన నాటి నుంచి మాపై ఈ దాడులు మరీ ఎక్కువైపోయాయంటూ ఆరోపించారు. అన్నాచెల్లెళ్లు చేతిలో చెయ్యి వేసుకున్నా మరోరకంగా చూపుతున్నారని మంత్రి మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచికి వాడాలే తప్ప చెడుకు కాదంటూ హితవు పలికారు. అబద్ధాలపైనే బీఆర్ఎస్ నడుస్తోందని, ఏ రోజుకైనా నిజమే గెలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా బురద చల్లుతున్నారని, కడుక్కోవడం తమ వంతు అవుతోందంటూ మంత్రి సీతక్క చెప్పారు.

**రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్..**

సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదంటూ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఇలాంటి భాషా ప్రయోగాన్ని తెలంగాణలో ఎప్పుడూ చూడలేదంటూ ఆయన చెప్పుకొచ్చారు. నోటికి వచ్చింది మాట్లాడి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహించారు రేవంత్ రెడ్డి. జర్నలిస్టులకు సైతం విధివిధానాలు రూపొందిస్తామని, అవసరమైతే ప్రత్యేక చట్టాలు తయారు చేస్తామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతలు ఆత్మగౌరవం చంపుకుని దిగజారుడు రాజకీయాలు చేయరంటూ ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఇలాంటి సంప్రదాయం ఎప్పుడూ లేదని, భవిష్యత్‌లో ఇలాగే తప్పుగా మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# నేడు స్టేషన్ ఘన్‌పూర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి

**జనగామ–నవభూమి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఆదివారం రానున్నారు. నియోజకవర్గంలో రూ. 800 కోట్లతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. 50 వేల మందితో శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ శ్రేణులు కూడా ఏర్పాట్లను పరిశీలిస్తున్నాయి. సీఎం సభ కోసం జనాన్ని తరలించేందుకు అధికారులు 260 ఆర్టీసీ బస్సులను సిద్ధం చేశారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేస్తున్నారు. సభకు వచ్చే వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు స్టేషన్‌ఘన్‌పూర్ శివారు శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు సీఎం రేవంత్ చేరుకుంటారు.వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను, ఇందిరా మహిళా శక్తి బస్సులను సందర్శిస్తారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.45.5 కోట్లతో ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, రూ.5.5 కోట్లతో నూతన డిగ్రీ కాలేజీకి శంకుస్థాపన చేస్తారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్–2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు, రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్లతండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

## హస్తినాపురంలో యోగ శిక్షణా తరగతులు






**హైదరాబాద్ 15 మార్చి (నవభూమి):** హస్తినాపురం హస్తినాపురం సెంటర్లో ఉన్నటువంటి శ్రీ మేజర్ పద్మపాణి ఆచార్య కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం16 వ తారీకు నుండి పది రోజుల శ్రీ శిరిడి సాయి అష్టాంగ యోగ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతున్నది. ఈ శిక్షణ ప్రతిరోజు ఉదయం 5 -30 నిమిషాల నుండి 7 గంటల వరకు సాయంత్రం 6:30 నుండి 8 గంటల వరకు అందజేయడం జరుగుతున్నది. ఈ శిక్షణలో వ్యాయామాలు ప్రాణాయామాలు పైథాలజిన్ సూర్య నమస్కారాలు చైతన్య ప్రశాంతి యోగ ధ్యానం నేర్పించబడును. ఈ శిక్షణలో 14 సంవత్సరాల వయసు దగ్గర నుండి 70 సంవత్సరాల వయసు వరకు ఉన్న స్త్రీ పురుషులందరూ పాల్గొనగలరు. మరిన్ని వివరాలకు 9603256572 నెంబర్ను సంప్రదించగలరు

## ముస్లిం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్





**కూకట్‌పల్లి, మార్చి 15, (నవభూమి ప్రతినిధి) :** ముస్లిం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని బేగంపేట డివిజన్ లో శనివారం కాంగ్రెస్ కార్యకర్త ఫర్వేజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శు భాకాంక్షలు తెలియజేశారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. అల్లా అందరిని చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ సీరియల్ నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బియ్యం నూనెల పంపిణీ

**రాయపర్తి మార్చి 15 (నవభూమి)** రాయపర్తి మండలం దుబ్బ తండగ్రామంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు దేదావత్ తర్యా ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి..

# అన్నమయ్య కీర్తనలకు కూచిపూడి నృత్యార్చన

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 15:** అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.శోభారాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామివారికి అన్నమ స్వరార్చనలో భాగంగా శనివారం సాయంత్రం ఖానామెట్ లోని అన్నమాచార్య భావనా వాహినిలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. శ్రీ రాఘవ కూచిపూడి నృత్య సంగీత కళా నిలయం సంస్థ నుండి కరువది సాయి శ్రావ్య శిష్య బృందం ఎ.గౌరీ, వి.తన్విక సిరి, లాస్య, బి.పర్ణిక, ఓ.కీర్తి, బి.మనస్వి, జి.తాన్యశ్రీ, ఓ.లాస్య, యం.మేధశ్రీ, బి.స్వర్ణ, బి.మిషిక, డి.నేహా, కె.లిక్షిత, పి.సహస్ర సాయి సంయుక్తంగా "ఝుమ్ ఝుమ్ తానన, బ్రహ్మమొక్కటే, శ్రీమన్నారాయణ, భావములోన బాహ్యమునందును, కులుకక నడవరో కోమలాల, నారాయణతే నమో నమో, ఇట్టి ముద్దులాడె బాలుడు, మధురాష్టకం, అష్టపడి, వాసుదేవ కృష్ణ, జగడపు చనవుల, అష్టలక్ష్మి స్తోత్రం, అదివో అల్లదిగో శ్రీహరి వాసము మొదలైన బహుళ ప్రాచుర్యం పొందిన అన్నమాచార్య సంకీర్తనలకు నృత్య ప్రదర్శనలతో మురిపించి అందరి మన్ననలు పొందారు. అనంతరం కళాకారులకు అన్నమాచార్య భావనా వాహిని పక్షాన సంస్థ నిర్వాహకుల్ను జ్ఞాపికలను అందచేశారు. శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే హారతులతో, పసందైన ప్రసాద నైవేద్యాలతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, నృత్య కళాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




# కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి

■ మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 15:** మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్, ఎంఎ నగర్, హెచ్ఎంటి కాలనీలోని రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని కలిసి సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్, ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీల మైనార్టీ నాయకులు, హెచ్ఎంటి కాలనీలోని రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలిస్తానని చెప్పారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పిఏసి ఛైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డ్రైనేజీ, తాగునీటి వసతులను మెరుగు పరుస్తామని, మియాపూర్ డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోహిన్, యాదుల్లా, కాజా, ఇబ్రహీం, రాజు గౌడ్, విజయ్, పాండు, రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు, సుధీర్, ప్రకాష్, సంతోష్ రాయ్, మహేష్, వెంకటేష్, చెన్నకేశవ, శర్మ, తదితరులు పాల్గొన్నారు

# బహుజన రాజ్యం కోసం కాశీరం స్ఫూర్తితో పోరాటం కొనసాగిద్దాం

■ డాక్టర్ సయ్యద్ జాగీర్ హుస్సేన్



**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(, నవభూమి ప్రతినిధి)** రోడా మేస్త్రి నగర్ లో మన్య శ్రీ కాశీరామ్ 91వ జయంతిని రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ వింగ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రీయ దళిత సేన మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ జహంగీర్ మాట్లాడుతూ భారతదేశంలో బహుజన రాజ్యం స్థాపించిన మహానుభావుడని అన్నారు భారతదేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను సమీకరించి ఉత్తరప్రదేశ్లో మాయావతిని ముఖ్యమంత్రి నీ చేసే చరిత్ర కాన్సీ రాము దిఅన్నారు బహుజన రాజ్యం కోసం కాన్సీరామ్ స్ఫూర్తి తీసుకొని పోరాడాలని అన్నారు కార్యక్రమంలో రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు అభిజే జేమ్స్ ప్రధాన కార్యదర్శి వై బాలరాజు ఐఎన్‌టియు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గుడ ఐలయ్య గౌడ్ జాతీయ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ బూదాల అమర్ బాబు ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ సంజీవ రెడ్డి బలరాం హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, మార్చి 15 (నవభూమి ప్రతినిధి)** ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు లోక్ సభలో బి ఆర్ ఎస్ పార్టీ పక్ష నేత నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి,వైరా నియోజకవర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు హజరయ్యారు.కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కాయకులు పోల్ దాస్ కృష్ణ మూర్తి,పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకటరామారావు,సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి,తాళ్లూరి రామారావు,బానోత్ శంకర్, బానోత్ చందర్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ఆల్‌కెమ్ లైఫ్‌సైన్స్ లిమిటెడ్

**హైదరాబాద్ 15 మార్చి (నవభూమి):** యాక్టివ్ ఫార్మా ఇంగ్రీడియెంట్స్ (ఏపీఐ) ఇంటర్మీడియట్స్, స్పెషాలిటీ కెమికల్స్ తయారు చేసే భారతీయ సంస్థ ఆల్‌కెమ్ లైఫ్‌సైన్స్ లిమిటెడ్, తమ ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం కంపెనీ రూ. 190 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుంది. అలాగే, 71,55,000 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనుంది. ఇందులో ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన కాంతిలాల్ రమణ్‌లాల్ పటేల్ 35,77,500 షేర్లను, మనీషా బిపిన్ పటేల్ 35,77,500 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ విధానంలో విక్రయించనున్నారు. ఈ షేర్ల ముఖ విలువ రూ. 10గా ఉంటుంది. సమీకరించిన నిధుల్లో సుమారు రూ. 130 కోట్లను నిర్దిష్ట రుణాల చెల్లింపునకు, కార్పొరేట్ అవసరాలు, ఇతరత్రా వ్యాపార అవసరాల కోసం కంపెనీ ఉపయోగించుకోనుంది. ఆల్‌కెమ్ లైఫ్‌సైన్స్ లిమిటెడ్ 2017లో ఏర్పాటైంది. ఈ క్రమంలో 263 ప్రోడక్టుల తయారీ సామర్థ్యాలను సంపాదించింది. అలెంబిక్ ఫార్మా, బాండ్ కెమికల్, కెమోసింథా బీవీ, కోహ్యాన్స్ లైఫ్ సైన్సెస్ తదితర దేశ, విదేశ సంస్థలు కంపెనీకి కస్టమర్లుగా ఉన్నాయి. 2024 డిసెంబర్ 31 నాటికి భారత్‌లోని 13 రాష్ట్రాల్లో, అంతర్జాతీయంగా 22 దేశాల్లోని కస్టమర్లకు కంపెనీ సేవలు అందిస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరం నాటికి సంస్థకు భారత్‌లో 148 కస్టమర్లు, అంతర్జాతీయంగా 66 సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయి. గుజరాత్ వదోదరలోని మంజుసార్‌లో కంపెనీకి తయారీ ప్లాంటు ఉంది. 2024 డిసెంబర్ 31 నాటికి ఈ ప్లాంటు మొత్తం ఎక్విప్మెంట్ సామర్థ్యం 1,133.50 కె ఎల్ గా ఉంది. ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ ఈ ఇష్యూకి ఏకైక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజరుగా వ్యవహరిస్తోంది. 2024, 2023, 2022 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 12.75 శాతం వృద్ధి చెందింది. వరుసగా 137.42 కోట్లు, రూ. 105.71 కోట్లు, రూ. 108.1 కోట్లుగా నమోదైంది. లాభం వరుసగా రూ. 23.40 కోట్లు, రూ. 17.98 కోట్లు, రూ. 14.13 కోట్లుగా నమోదైంది. 2024 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆరు నెలల వ్యవధికి ఆదాయం రూ. 78.44 కోట్లుగా, లాభం రూ. 10.89 కోట్లుగా నమోదైంది.

## విద్యుత్ లైన్ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపాలి : బిజెపి అధ్యక్షులు పిసర కృష్ణా రెడ్డి




**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ గ్రామం నుండి శంభీపూర్, రింగ్ రోడ్ కు వెళ్లే దారిలో 100 ఫీట్ రోడ్డు కానీ సెంటర్ నుండి 20 ఫీట్స్ కూడా లేకుండా రోడ్డుకు అనుకుని కొత్తగా వేస్తున్న ఎలక్ట్రికల్ ఐరన్ పోల్స్ ఇది ఇప్పటికే హెచ్ఎండిఏ 100 ఫీట్ల రోడ్ అప్రూవల్ చేయడం జరిగింది కావున వెంటనే ఈయొక్క లైన్ నిలిపి వేయగలరని విద్యుత్, హెచ్ ఎం డిఎ, అధికారులకు ఇది మెయిన్ రోడ్డు మినీ హైవే లాంటిది ఒకవేళ రోడ్డు వెడల్పులో ఒక పోల్ వస్తే తీయడానికి కరెంట్ డిపార్ట్మెంట్ నానా కతలు పెడతారు ఈరోజు ఈ లైన్ వేయడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుందని, రోడ్డు విస్తీర్ణ సమయంలో లైన్ మార్చడానికి ప్రజాధనం వృధా అవుతుందని తెలియజేస్తున్నాను , విద్యుత్ లైన్ రోడ్డు సమస్య కు శాశ్వత పరిష్కారం చూడాలనీ దుండిగల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణా రెడ్డి కోరారు

## శ్రీ ఎస్‌పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లలిత హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్

**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ శ్రీనివాస్ నగర్ సౌరస్త లో రేపు ఉదయం 9 గంటలకు ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించబడుతున్నది. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించకోవాలీ సోంటి పున్నారెడ్డి కోరారు

## ఎలాంటి అనుమతులు లేకుండా

# ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న విద్యాసంస్థలు

■ **లక్షల్లో ఫీజులు దండుకుంటున్న ప్రీ ప్రైమరీ ప్రైమరీ స్కూళ్లు**

**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)** అందరికీ ఉచిత ప్రాథమిక విద్య అందే విధంగా చూడడం ప్రభుత్వం యొక్క ప్రాథమిక విధి 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్య తప్పనిసరి కానీ గవర్నమెంట్ పాఠశాలలో సరియైన మౌలిక వసతులు లేకపోవడం, టీచర్ల నియామకం జరగకపోవడం వంటి వివిధ కారణాలతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనినే అలుసుగా తీసుకొని ప్రవేట్ స్కూల్ యజమాన్యాలు ఎలాంటి విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాలలో ఫీజులను దండుకుంటూ ప్రాథమిక విద్యను ఒక వ్యాపార వస్తువుగా మార్చి వేయడం జరిగింది నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ కాలనీలలో బండారి లేఔట్ ,రెడ్డి రెవెన్యూ, పాత గ్రామపంచాయతీ, కేటీఆర్ కాలనీ ఇలా అనేక కాలనీలలో గల్లికి ఒక స్కూలు ,చీకటి గదులలో పర్మిషన్ లేని బిల్డింగ్లలో ఫైర్ సేఫ్టీ ఎలాంటి అనుమతులు లేకుండా విద్యను వ్యాపార వస్తువుగా నడిపిస్తూ ఉంటే పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలి అని సగటు తల్లిదండ్రులు ఆరాటపడుతున్నారు వాటిపై చర్యలు తీసుకోవాల్సిన కాసులకు కక్కుర్తి పడి సోద్యం చూస్తూ అధికారుల పర్యవేక్షణ లోపంతో కార్పొరేషన్ లోని ప్రైవేట్ స్కూలు ఇస్తా రీతిగా వ్యవహరిస్తున్నాయి 1 ఝీవం% 1/01/1994 ప్రకారం ప్రవేట్ విద్యాసంస్థలు కేవలం 5%వరకు మాత్రమే లాభాలను ఆశించాలి ప్రతి ఏడాది వార్షిక నివేదికను ఫీజుల ఆడిట్ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించాలి



అన్ని పాఠశాలలు విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి నిబంధనలను పాటించాలి . నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా లేని పాఠశాలను స్థాపించకూడదు లేదా గుర్తించకూడదు . సంబంధిత ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు అయినవారు మాత్రమే ఉపాధ్యాయులుగా పని చేయాలి జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి నుండి తరగతులలో ఉపాధ్యాయుడిగా నియామకం పొందేందుకు అర్హత పొందేందుకు కనీస అర్హతలను కూడా నిర్దేశించింది 91 ప్రకారం అప్లికేషన్ ఫీజు 100 రిజిస్ట్రేషన్ ఫీజు 500 మాత్రమే విద్యార్థుల నుండి స్వీకరించాలి సిబిఎస్ చట్టం ప్రకారం ప్రతి స్కూల్లో పేరెంట్స్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయాలి వీరి అనుమతితోనే ఫీజుల నిర్ణయం అనేది జరగాలి ఇలాంటి అనేక నియమ నిబంధనలు ఉన్నప్పటికీ విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి ఉన్నటువంటి అధికారులు స్థానిక నాయకుల అండదండలతో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రైమరీ ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రభుత్వం ప్రతిపాదించిన డిజిటల్ ఐడి అయినా కూడా అమలు పరచకుండా కొన్ని స్కూల్లైతే బోనఫైడ్ , స్టడీ సర్టిఫికెట్స్ ఇవ్వకుండానే విద్యార్థుల నుండి ఫీజులను లక్షల రూపాయలలో వసూలు చేస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని అనుమతులు లేని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రైమరీ ఉన్నత పాఠశాల పైన వెంటనే చర్యలు చేపట్టాలని నిజాంపేట్ బిజెపి అధ్యక్షుడు బిక్ష పతి యాదవ్ డిమాండ్ చేశారు.

## జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్య నేర్పిన

# గురువుల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకున్నప్పుడే ఆ జన్మకు సార్ధకత చేకూరుతుందని శ్రీ చైతన్య దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం టి.సతీష్ అన్నారు. తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా తల్లిదండ్రులకు పాదపూజ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సతీష్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం గొప్ప విషయమని, తల్లిదండ్రుల గొప్పదనాన్ని చాటి చెప్పేలా విద్యార్థులకు సాంప్రదాయాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసిందని,అందులో భాగంగానే తల్లిదండ్రుల గొప్పదనం పిల్లలకు తెలిసేలా ఇలాంటి అరుదైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పసిడి కలశాలతో పాదపూజ చేసుకోగా తల్లిదండ్రులు వారికి దీవెనలు అందించారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి శమంతకమణి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పూర్వ విద్యార్థుల నుండి ఎన్నో నేర్చుకోవాల్సి ఉందని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యా బోధన చేసి మనకు జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను మన తుది శ్వాస వరకు గుర్తించుకోవాలన్నారు. తల్లిదండ్రులు గురువుల విలువలను గుర్తించని చదువు వ్యర్థమని, చదువుకు సంస్కారం తోడైనప్పుడే ఆ



మనిషి జన్మకు సార్థకత చేకూరుతుందని అన్నారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎం. వెంకట్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎస్. జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ జి. సోమేశ్వరి, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రీతి స్త్రీ వాస్తవ, ఏవో శేఖర్, డీన్ శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న బాచ్‌పల్లి పోలీసులు



**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)** హెూలీ పండుగ రోజున అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్, బాల్‌నగర్ డిప్యూటీ కమిషనర్, కూకట్‌పల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు బాచుపల్లి పోలీసులు బెల్ట్ షాపుల పరిధిలోని అనధికార మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అధిక ధరలకు విక్రయిస్తున్న కల్తీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం మొత్తం విలువ రూ. 17,000/-ఫలితంగా, అక్రమ విక్రయానికి పాల్పడిన బెల్ట్ షాపు యజమానులపై 03 కేసులు నమోదు చేయబడ్డాయి. బాచుపల్లి పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ నివాసితులందరికీ




సురక్షితంగా శాంతియుతంగా హెూలీ వేడుకలను నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నారు. మద్యం చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# నేడు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

## కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని బండి రమేష్ పిలుపు



**కూకట్‌పల్లి, మార్చి 15, (నవభూమి ప్రతినిధి) :** అసెంబ్లీ లో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం ఉదయం బాలానగర్ లోని శోభన బస్టాండ్‌లో జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరుగుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# గృహిణి హెూమ్ ఫుడ్ షాప్‌ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ హెచ్.పీ గ్యాస్ గోడౌన్ పక్కన రూప నాగవల్లి, రామ్మోహన్రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గృహిణి హెూమ్ ఫుడ్ . షాప్ ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు

# విద్యార్థులకు జామెట్రీ బాక్స్ స్కేలు పెన్నుల వితరణ

**భద్రాచలం మార్చి 15 నవభూమి ప్రతినిధి:** రావులొజు సత్యనారాయణ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాంతి జూనియర్ కాలేజ్ 1995-97 ఖమ్మం పూర్వ విద్యార్థుల సంఘం సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసాపురం లో పదవ తరగతి విద్యార్థులకు పరిక్షల నిమిత్తం 61మంది విద్యార్థులకు జామెట్రీ బాక్స్, స్కేలు, పెన్నులను ట్రస్ట్ ప్రతినిధి మహనాచారి. ద్వారా అందించడం జరిగింది అని అన్నారు. పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పదో తరగతి చదివే పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలందరికీ మెటీరియల్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ. రావులూజు సత్యనారాయణ మెమోరియల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించిన సహాయ సహకారానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమణ బొర్రయ్య, చిలకమర్రి శ్రీనివాస్, కృష్ణ, స్వామి, కేజీయ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం, మండల కమిటీ ఆధ్వర్యంలో

# సూరారం డివిజన్ షాపూర్‌నగర్, కళావతి నగర్లలో ఇంటింటి సర్వే

■ **సిపిఎం కార్యదర్శి టి కీలుకానీ లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)** సిపిఎం, రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ప్రజా సమస్యల పరిష్కారానికై పోరుబాట కార్యక్రమమును జయప్రదం చేయాలని సిపిఎం, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని సూరారం డివిజన్ షాపూర్ నగర్ కళావతి నగర్ లలో ఇంటింటి సర్వే లో పాల్గొని మాట్లాడుతూ పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందినారని విమర్శించారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇండ్లు, ఇళ్ల స్థలాలు పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావడానికి ఈనెల 10 నుండి 20 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తామని బస్తీలలో వచ్చిన సమస్యలు వింటే ప్రభుత్వ అధికారులు ఉన్నారా లేరా అని సందేహం కలుగుతుందని సంజయ్ గాంధీ నగర్ ప్రాంతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని వేసవి ప్రారంభానికి ముందే భూగర్భ జలాలు అడుగంటి మొత్తం బోరు బావులు ఎండిపోయి మంచినీళ్ల కోసం ఎదురుచూడడం జరుగుతుందని నాలుగు నుంచి ఐదు రోజులకు ఒకసారి సమయపాలన లేకుండా మంచినీళ్లు వదులుతున్నారని కూతవేటు దూరంలో మేనేజర్ కార్యాలయం ఉన్న కార్యాలయంలో ఉన్న అధికారులు ప్రజలకు సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారని ఎన్నిసార్లు ఎలా ప్రజలు తమ గోడు వినిపించిన అధికారులకు మాత్రం చలనం లేకుండా ఉన్నారని, డివిజన్లోని ప్రజలు ఏళ్ల తరబడి రేషన్ కార్డు లేక, పెన్షన్లు రాక, ఇల్లు ఇళ్ల స్థలాల కోసం వేల రూపాయలు ఖర్చుపెట్టి, ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకున్న, తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఏ ప్రభుత్వం వచ్చినా వాగ్దానాలకే పరిమితం అవుతున్నారనిప్రజలసమస్యలపరిష్కారంలోపూర్తిగావిఫలమవుతున్నారనీ, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులకు ఇండ్లు రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇవ్వాలని అన్నారు, బస్తీలలో మంచినీటి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు రావుల స్వాతి, కే శీను, సంతోష్, సత్యం సాయి, ముని, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు

# రోడామిస్త్రి నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ సిసి రోడ్లుకు నిధులు

# మంజూరైన బస్తీలను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలోని రోడ మేస్త్రి నగర్(బి) కాలనీవాసుల విన్నపం మేరకు 55 లక్షలతో మంజూరైన సిసి రోడ్లను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా బస్తీవాసులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం ఈద్గాను పరిశీలించి బస్తివాసుల మంచినీటి,డ్రైనేజీ,శానిటైజింగ్ సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడారు.నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో కొబ్బరికాయలకె పరిమితమైన పనులు కూన శ్రీశైలం గౌడ్ దృఢ సంకల్పంతో వారి చొరువతో సంపూర్ణంగా అభివృద్ధికినోచుకున్నాయి..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోకుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికినోచుకోలేదన్నారు.. నియోజకవర్గంలో ఉన్న ఆయా కాలనీలలో మంచినీటి,డ్రైనేజ్, శానిటైజింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మన నియోజకవర్గానికి అభివృద్ధి సాధ్యమౌతుంది అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరువతో మన నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి ఆరిఫ్,సయ్యద్ జహంగీర్ హుస్సేన్,బలరాం,ఎండి చాంద్ భాయ్, గుండమ్మ, హైదర్ బేక్ సహబ్, బస్తీ వాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.సుభాష్ చంద్రబోస్ నగర్(బి) లో 60 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన బస్తీలను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్(బి) కాలనీవాసుల విన్నపం మేరకు 60 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా బస్తీవాసులతో కలిసిపర్యవేక్షించారు అనంతరం అసంపూర్ణ స్థితిలో ఉన్న బస్తి భవన నిర్మాణాన్ని పరిశీలించి, బస్తీవాసుల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ నగర్(బి) లో బస్తీ భవన నిర్మాణానికికృషిచేస్తానన్నారు..నియోజకవర్గంలో ఉన్న ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.. కాలనీలలో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా కాలనీవాసుల తరఫున ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నవీన్ సాగర్,బలరాం,కొండప్ప, యాదగిరి, మధు, వెంకటేష్, శ్రీనివాస్, సిద్దు, హరీష్, నామ ఆంజనేయులు, రఘునరసింహ, చందర్,నజీర్ మియా, నాగమణి, సతీష్ గౌడ్, అర్చన, లింగమ్మ కాలనీవాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కంటం కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు



**శామీర్‌పేట, మార్చి 15 (నవభూమి ప్రతినిధి) :** అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్, శామీర్‌పేట మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి నివాసంలో కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాలు పూల బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల మేలు కోసం, పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేసే కృష్ణారెడ్డి ముందుముందు మరెన్నో



ఉన్నత పదవులు అందుకోవాలని పలువురు ఆకాంక్షించారు. కంటం కృష్ణారెడ్డికి మండల వ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సోషల్ మీడియా వేదికగా తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఆస్తి పన్ను మొండి బకాయిలపై చర్యలు తీసుకుంటామ్ : దుండిగల్ కమిషనర్ వెంకటేశ్ నాయక్





**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)** ఆస్తి పన్ను వసూల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం వెంకటేశ్వర్ నాయక్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డు ల యందు ఆస్తి పన్ను వసూలు పరిశీలించారు, ముఖ్యంగా మొండి బకాయిలు ఉన్న వారి వద్దకు వెళ్లి ఆస్తి పన్ను చెల్లించాలని సూచించారు, ఎవరైనా పెండింగ్ బకాయలు ఉండి ఆస్తిపచర్న్నుయ చెల్లించకపోయినచో వారిపైన మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడు ననిసూచించినారు, గృహయాజమాన్యదారులందరూ ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, అదేవిధంగా షాపులు హోటల్లు రెస్టారెంట్లు చికెన్ మటన్ దుకాణాలు, ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి లక్ష్మయ్య వార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)-** సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయం ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది.

## ఎమ్మెల్సీ సత్యంను సన్మానించిన సిపిఐ నాయకులు

**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)-** నూతనంగా ఎమ్మెల్సీ గా ఎన్నికైన సత్యంని నేడు సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఉద్యమకారుడు,ప్రజా ఉద్యమాలను నిర్మించి జైలు జీవితం అనుభవించి అనేక అటుపోట్లు వచ్చినప్పటికి పార్టీ సిద్ధాంతం తో పని చేస్తున్న క్రమశిక్షణ కలిగిన నాయకుడు సత్యమన్నా అని అన్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే పదవులు అవే వస్తాయని,ప్రజల కోసం నిరంతరం పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి , సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, వి శ్రీనివాస్, సదానంద్, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, విద్యార్థి నాయకుడు జంబు పాల్గొన్నారు



## ఎస్సీఎస్టీ ఎమ్మెల్యేలు నిధుల ఖర్చుపై అసెంబ్లీలో చర్చించాలి

■ గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్య కిరణ్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మార్చ్ 15 :** ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద ఎస్సీ ఎస్టీ ల సంక్షేమం కొసం కేటాయించిన నిధుల ఖర్చుల పై ఎస్సీ ఎస్టీ శాసన సభ్యులు అసెంబ్లీలో చర్చించాలని గద్దర్ ఫౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్యకిరణ్ అన్నారు.దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో శనివారం నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అధ్యక్షతన ఎస్సీ, ఎస్టి ప్రత్యేక అభివృద్ధి నిధుల పై శ్వేత పత్రం ప్రకటించాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి సూర్యకిరణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఇచ్చిన ఎన్నికల హామి లను అమలు చేయకపోవడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు.బడ్జెట్ ను విద్య,వైద్య రంగాలకుచెవేళ్ళ డిక్లరేషన్ ను అమలు చేయాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ను విడుదల చేయాలన్నారు. ఎస్సీ ,ఎసి ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం కింద కేటాయించిన నిధుల ఖర్చు పై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చిన ఎన్నికల హామిలను అధికారం లోకి రాగానె విస్మరించినదన్నారు..ముఖ్యంగా టిఅర్ ఎస్ ప్రభుత్వం అమలు చెసిన దళిత బంధు పథకం స్థానంలో అంబేద్కర్ ఆభయ హస్తం పేరుతో ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజెస్తామనె హామి నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. ఎస్సీ ల రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని హామిని సైతం విస్మరించి నదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ను మాల,మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్ లుగా విభజిస్తామనె హామి పట్టించుకొవడం లేదు.ఎస్సీ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించినప్పటికి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చెయడం లేదన్నారు.గతంలో ని పెండింగ్ సబ్సిడీ లను విడుదల చేయడం లేన్నారు. ఎస్సీ ఎస్టీ ఎస్ డిఎఫ్ చట్టం ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయిస్తున్నప్పటికి ఖర్చు అంతంతా మాత్రమెనన్నారు. 2024-25 బడ్జెట్ లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 33,127 వేల కోట్లను కేటాయించగా కేవలం 9,824 కోట్లను మాత్రమే ఖర్చు చేశారన్నారు. ఖర్చు 29.7 శాతం మాత్రమేనన్నారు. దాదాపు పది శాఖలు ఒక్క రూపాయి కూడ ఖర్చు చెసిన పాపానికి పొలేదన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసి మళ్ళి బడ్జెట్ వస్తున్నప్పటికి ఇంకా 23,303 కోట్లను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చెస్తున్నారన్నారు. డిప్యూటి సియం రెండు,మూడు సార్లు సమీక్షించిన నిధుల ఖర్చు అడుగు ముందుకు వేయలేదన్నారు. గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 17,056 వేల కోట్లు కేటాయించగా కేవలం 6,766 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. ఇంకా 10,290 వేల కోట్లు ఖర్చు చేయలేదన్నారు. చట్టం ప్రకారం గత సంవత్సరం ఖర్చు చేయని నిధులను వచ్చే సంవత్సరం బడ్జెట్ లో క్యారీ పార్వర్డ్ చేయాలన్నారు. మొత్తం నిధుల ఖర్చుపై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ మాట్లాడుతూ చట్టం ప్రకారం నిధుల ఖర్చుపై సొషల్ అడిట్ నిర్వహించి నిధుల ఖర్చులో జవాబుదారి తనాన్ని పెంపొందించాలన్నారు..తద్వారా ఎస్. సి,ఎస్టీ ల సంక్షేమం, అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చెశారు. పీపుల్స్ మానిటరింగ్ కన్వీనర్ ఎస్.శివలింగం మాట్లాడుతూ నిధుల ఖర్చు కాకపొవడంతో ఎస్సీ ఎస్టీ ల అభివృద్ధి పై నీలి నీడలు కమ్ముకున్నాయన్నారు..సంక్షేమ హస్టళ్ళ కు స్వంతభవనాలు లేవన్నారు ప్రవేట్ భవనాలలో కనీస వసతులు కరువై కొనసాగుతున్నాయన్నారు.గురుకులాలకు సైతం స్వంత భవనాలు లేవన్నారు.అంబేద్కర్ విద్యానిధి ,. విద్యార్థులకు స్కాలర్ షిప్ లు,పిజు రియంబర్స్ మెంటు అందడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు లేవుఅంబేద్కర్ ఆభయ హస్తం జాడలేదు.కల్యాణ లక్ష్మీ కనికరించడం లేదు.అట్రాసిటి బాధితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించడం లేదన్నారు. తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ ఆహర,సామాజిక భద్రత కరువైనదన్నారు.కనీసం రెషన్ కార్డుల జారీ, పెన్షన్ ల మంజూరు ప్రకటనలకే పరిమితమౌతుందన్నారు.కెవిపియస్ రాష్ట్ర నాయకులు దశరథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వివక్ష పాటిస్తున్నదన్నారు. ఎడాది పాలనలో ఒక్క కొత్త పథకం ఎస్సీ ఎస్టీ లకు ప్రవేశపెట్టలేదన్నారు. రాజ్యాంగ సంక్షేమ హక్కుల కొసం ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు.ఈ సమావేశంలో సామాజిక కార్యకర్త మామిడి నారయణ,సైంటిపిక్ స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శి డి.మోహన్,డిబిఎఫ్ నాయకులు చుంచు రాజేందర్, దాసరి ఎగొండ స్వామి, బ్యాగరి వేణు,పులి నవిన్ కుమార్, పరమేశ్వరి ,రమ, ఉమ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నతంగా చదువుకోవాలి

■ హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ డా. అనురాధ

■ ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థులు కృషి, పట్టుదలతో ఉన్నతంగా చదువుకోవాలని హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్ డా అనురాధ సూచించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపేట్ లోని హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. తమ అనుభవాలను పరస్పరం పంచుకుంటూ పదవ తరగతి విద్యార్థులు పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ డా అనురాధ, ప్రధానోపాధ్యాయురాలు మాధురిలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాలిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి ముందు వరుసలో నిలవాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్య విజయ్ తీరాలకు చేరుస్తుందని, ఏకాగ్రతతో చదివి విజయ శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి భవిష్యత్తులో తాము ఎంచుకున్న రంగాల్లో ఉత్తమంగా రాణించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల అనుభవాలను పరిగణలోకి తీసుకొని 9వ తరగతి విద్యార్థులు ముందుకెళ్లాలని చెప్పారు. ఉత్తమంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని తద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి

# భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

## సిపిఎస్ఎస్ తీయ అధ్యక్షులు జెర్రిపోతుల పరశురామ్



**కుత్బుల్లాపూర్ - మార్చి 15:(నవభూమి ప్రతినిధి)-** నేడు జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కవి గాయకులు మాపల్లె శంకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఈ నెల 26వ తేదిన చలో ఢిల్లీ కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు డా"జెరిపోతుల పరశురామ్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్ బిఐ సృష్టించి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన మహనీయుడు డా బాబాసాహెబ్ అంబేద్కర్ అలాంటి మహనీయుని చిత్రాన్ని కరెన్సీ నొట్ల పై ముద్రిచాలని తమ న్యాయమైన డిమాండును కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకొని అమలు పర్చాలని డిమాండ్ చేసారు.అదే తరుణంలో గత 15 సంవత్సరాలనుండి జరుగుతున్నా ఈ పోరాటంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో ఇప్పటికే 19 సార్లు ధర్నా , నిరసన కార్యక్రమాలు నిర్వహించామని ఇక ఉపేక్షించేదిలేదని మార్చ్ 26 న తలపెట్టే వందలాది మంది కళాకారులతో తమ న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చుకునే దిశలో భాగంగా ధూంధాం నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమానికి వందలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ గ్యార యాకన్న,దళిత బహుజన నాయకులు రషీద్ భాయ్,భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐమండల కార్యవర్గ సభ్యులు ఆకుబత్తి ప్రవీన్, బిఆర్ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య,కాంగ్రెస్ నాయకులు అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్,తౌండా వెంకన్న, పండిగణేష్, స్వామి, రమేష్, శ్రీను, బిఆర్ఎస్ నాని,తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా అత్తాపూర్‌లో

# ఇస్కాన్ శ్రీ చైతన్య మహాప్రభువు 539వ ఆవిర్భావ వేడుకలు

- హరే కృష్ణ నామ సంకీర్తనతో మార్మోగిన ఇస్కాన్ అత్తాపూర్ ప్రాంగణం
- తరలివచ్చిన 5 వేల మందికి పైగా భక్తులు
- రోజంతా అన్నదాన కార్యక్రమం నిర్వహణ





**హైదరాబాద్ 15 మార్చి (నవభూమి ):** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, శ్రీ కృష్ణ నామాన్ని విశ్వ వ్యాప్తం చేసేందుకు కృషి చేసిన మహానుభావులు, కృష్ణ భగవానుడికి ప్రతిరూపంగా భావించే శ్రీ చైతన్య మహాప్రభువు 539వ ఆవిర్భావ తిథి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్ అత్తాపూర్ లోని ఇస్కాన్ ఆలయం ఈ సందర్భంగా హరే కృష్ణ నామ జపంతో మార్మోగిపోయింది. దాదాపు 5 వేల మందికి పైగా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 7.30 గంటలకు దర్శన హారతి నిర్వహించారు. 8 గంటల నుంచి శ్రీ చైతన్య మహాప్రభు లీలలపై ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. సాయంత్రం 5.30 గంటలకు మహా అభిషేకం, ఆరున్నరకు చప్పన్ భోగ్ నైవేద్యం, 7 గంటలకు గౌర హారతి ఇచ్చారు. 7.30 గంటల నుంచి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు.శ్రీ చైతన్య మహాప్రభువు , పవిత్ర భగవన్నామమైన హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే అనే మంత్రాన్ని సామూహిక నామ సంకీర్తన ద్వారా వ్యాప్తి చేశారు .ప్రస్తుత కలియుగంలో ఈ మంత్రం తారక మంత్రంగా శాస్త్రం చెబుతుంది. అందుకే ఇది మహా మంత్రంగా ప్రసిద్ధి పొందింది.

హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న అత్తాపూర్‌లోని ఇస్కాన్ ఆలయం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిలయంగా పరిఢవిల్లుతోంది. వేలాది మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. 2021లో ఈ ఆలయం ప్రారంభమైంది. శ్రీ శ్రీ రాధా మాధవ, శ్రీ శ్రీ గౌర నితాయి , శ్రీ శ్రీ జగన్నాథ్ బలదేవ్ సుభద్రలకు ఇది నిలయం. ఇక్కడ శ్రీ కృష్ణ జన్మాష్టమి, శ్రీ రాధాష్టమి, శ్రీ నరసింహ చతుర్దశి, శ్రీ వైకుంఠ ఏకాదశి, శ్రీ గౌర పూర్ణిమ, శ్రీ రామ నవమి వంటి అన్ని ప్రధాన వైష్ణవ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుతారు.ఇక్కడ ప్రతినిత్యం అన్న ప్రసాద వితరణ జరుతుతుంది. 2 వేల మందికి పైగా భక్తులకు దీన్ని పంపిణీ చేస్తారు. దీంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ఇస్కాన్ వ్యవస్థాపక ఆచార్య ఎ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద మార్గదర్శకత్వంలో సేంద్రీయ వ్యవసాయ ప్రాజెక్టుల అభివృద్ధి, గో సంరక్షణ, భగవద్గీత, భాగవతం వంటి వేద పుస్తకాల పంపిణీ చేపడుతున్నారు. అలాగే, ప్రజలు సరళమైన, సంతోషకరమైన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన బోధనలను చేస్తున్నారు. లక్షలాది మందిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించేందుకు అత్తాపూర్‌లోని ఇస్కాన్ ఆలయం వేదికగా నిలుస్తోంది.

# హైదరాబాద్‌లో తన రెండో స్టోర్‌తో 'ఇంద్రియా' ఆదిత్య బిర్లా జువెల్లరీ విస్తరణ

**కుత్బుల్లాపూర్ , మార్చి 15:(నవభూమిప్రతినిధి),** ,2025: 'ఇంద్రియా' ఆదిత్య బిర్లా గ్రూప్ ప్రీమియం ఆభరణాల బ్రాండ్. దక్షిణ భారతదేశంలో తన విస్తరణను వేగవంతం చేస్తుంది. అందులో భాగంగా కొంపల్లిలో రెండో దుకాణాన్ని శనివారం ప్రారంభించింది. మొదటి దుకాణం కొండాపూర్లో ఏర్పాటు చేసింది. ఈ ప్రారంభం జాతీయ ప్రయాణంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో మరిన్ని దుకాణాలను ప్రారంభించాలన్న ప్రణాళికలతో ఉంది. ఈ విస్తరణ ఫైనాన్షియల్ ఇయర్ 2026 నాటికి దేశవ్యాప్తంగా 100 స్టోర్లను ఏర్పాటు చేయాలనే ఇంద్రియా ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని బలోపేతం చేస్తుంది.హైదరాబాద్ చాలా కాలంగా అద్భుతమైన ఆభరణాలకు పర్యాయపదంగా ఉంది, ఇది దాని రాజ వారసత్వం లోతుగా పాతుకుపోయిన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ముత్యాల నగరం అని పిలువబడే ఈ నగరం చక్కటి హస్తకళకు ప్రసిద్ధి చెందింది, దాని క్లిష్టమైన కుందన్ మరియు పోల్కి డిజైన్లతో పాటు బస్రా ముత్యాల కళాత్మక ఆకర్షణ ఈ నగరానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చాయి. హస్తకళను గౌరవించే దీర్ఘకాల సంప్రదాయంతో, హైదరాబాద్ ఇప్పటికీ సంప్రదాయమైన ఆభరణాల శైలిని ప్రదర్శించే ఒక ప్రధాన గమ్యస్థానంగా నిలుస్తోంది, దాని ఘనమైన ఆభరణాల వారసత్వాన్ని కొనసాగిస్తోంది. హైదరాబాద్ నగరంలోని కొంపల్లిలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఇంద్రియా స్టోర్, వినియోగదారులకు ప్రత్యేకమైన, వ్యక్తిగత అనుభూతితో కూడిన ఆభరణాల కొనుగోలు అనుభవాన్ని అందిస్తుంది. శ్రేణి, సంప్రదాయం, ఆధునికతను మేళవిస్తూ రూపకల్పన చేయబడిన ఈ స్టోర్, ఇంద్రియా యొక్క ప్రత్యేకమైన కళాత్మకత మరియు ఆవిష్కరణలను కొత్త వినియోగదారులకు అందించే ప్రత్యేక కారిగరి గదిని కలిగి ఉంది. జూలైలో ప్రారంభమైనప్పటి నుండి, ఇంద్రియా దేశవ్యాప్తంగా తన ఉనికిని వేగంగా విస్తరించింది. వీటిలో ఢిల్లీలో ఐదు, ముంబై, అహ్మదాబాద్, జైపూర్ మరియు పూణేలలో రెండు, ఇండోర్, సూరత్లలో ఒక్కొక్కటి ఉన్నాయి. హైదరాబాద్‌లో ఈ స్టోర్ ప్రారంభంతో, ఇంద్రియా తన జాతీయ మార్కెట్టును మరింత బలోపేతం చేస్తుంది. దక్షిణ భారతదేశంలో ఉన్న చక్కటి ఆభరణాల వారసత్వాన్ని గౌరవిస్తూ, ఇంద్రియా ఈ విస్తరణ ద్వారా ప్రాంతీయ వినియోగదారుల అభిరుచులను తీర్చడానికి కీలక అడుగు వేస్తోంది.

15,000కి పైగా క్యూరేటెడ్ ఆభరణాలు 5,000కి పైగా ప్రత్యేకమైన డిజైన్లతో, ఇంద్రియా ఆభరణాల ప్రేమికులకు విస్తృతమైన అత్యుత్తమ ఎంపికను అందిస్తోంది. హైదరాబాద్ లో ఈ ప్రారంభంతో, ఇంద్రియా నగరంలోని ఆభరణాల ప్రేమికులకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా మారడానికి సిద్ధంగా ఉంది, దక్షిణ భారతదేశంలో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తోంది. ఈ విస్తరణ, అద్భుతమైన నైపుణ్యం మరియు అనుకూలమైన సేవలను విస్తృత ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురావాలనే బ్రాండ్ దృష్టికి మరో ముందడుగుగా నిలుస్తుంది. ఈ సందర్భంగా ఇంద్రియా సీఈవో సందీప్ కోహ్లీ మాట్లాడుతూ, "ఆభరణాలు ఇకపై కేవలం పెట్టుబడిగా మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన స్టేట్‌మెంట్‌గా మారునున్నాయి. ఇంద్రియాలో, మా ప్రత్యేకత స్పష్టమైన వ్యత్యాసంతో కూడిన డిజైన్లు, వ్యక్తిగతీకరించిన సేవలు మరియు ప్రామాణికమైన ప్రాంతీయ ప్రభావాల సమ్మేళనంతో రూపొందించబడుతాయి. హైదరాబాద్, దాని సంపన్న సాంస్కృతిక వారసత్వం చక్కటి ఆభరణాల పట్ల లోతైన అభిరుచితో, ఈ విస్తరణకు అనువైన నగరంగా నిలిచింది. దక్షిణ భారతదేశంలో మా ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఈ సమయంలో, ఇంద్రియా యొక్క సిగ్నేచర్ హస్తకళను ఈ శక్తివంతమైన మార్కెట్‌కు అందించడానికి మేముఉత్సా హంగాఎదురుచూస్తున్నాము," అని అన్నారు.అందమైన ఆభరణాల ప్రేమలో మునిగే నగరానికి సాక్ష్యంగా నిలవండి. ఆదిత్య బిర్లా గ్రూప్ లక్షణం అయిన విశ్వాసాన్ని ఆభరణాల రూపంలో అనుభవించండి, హైదరాబాద్‌లో మొదటి ఇంద్రియా దుకాణంతో ఇది మరింత వెలుగొందుతోంది.ఇంద్రియా ఇంద్రియా, ఆదిత్య బిర్లా గ్రూప్ నుండి ఆభరణాల బ్రాండ్, జూలై 2024లో ప్రారంభించబడింది. 'ఐదు ఇంద్రియాలు' అనే సంస్కృత పదం నుండి ఉద్భవించిన ఇంద్రియా కాలాతీత చక్కదనం, సాటిలేని హస్తకళ ఆకర్షణీయమైన ఇంద్రియా అనుభవాన్ని కలిగి ఉంటుంది. అద్భుతమైన శ్రేణి వజ్రాలు, విలువైన రత్నాలు మరియు చేతివృత్తుల బంగారంతో, ఈ బ్రాండ్ సాంప్రదాయ కళాత్మకత మరియు ఆధునిక సౌందర్యాన్ని మించిన ఆభరణాలను అందిస్తుంది. ఇంద్రియా దుకాణాలు కేవలం ఆభరణాల దుకాణాలు మాత్రమే కాదుబీ ఇవి వివాహ వేడుకలు మరియు జీవితంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన క్షణాల కోసం సర్వశ్రేష్ఠ గమ్యస్థానాలు. వధువుల కోసం, ఇంద్రియా సమగ్రంగా రూపొందించిన వివాహ ఆభరణాల నిధిగా నిలుస్తుంది, ఇక్కడ ప్రతి ఆభరణం, ఒక కళాత్మక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, సంప్రదాయాన్ని ఆధునికతతో సజావుగా మేళవిస్తుంది. ఇది ప్రతి వధువు తన ప్రత్యేక రోజున ప్రకాశవంతంగా అనిపించేలా చేస్తుంది. వివాహాలకు మాత్రమే కాకుండా, ఇంద్రియా ఆభరణాలను వ్యక్తిగత గౌరవం కళాత్మకత ప్రతిరూపంగా మార్చుతుంది, అన్ని సందర్భాలకు సరిపోయే గమ్యస్థానంగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేస్తుంది.



